ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్

బంజారాహిల్స్‌లో మై ఆటో సేఫ్ పేరుతో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ తదితరులు

బంజారాహిల్స్,నవంబర్ 29: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు నో పార్కింగ్ ప్రదేశాల్లో ఆటోలు ఆపవద్దని, ప్రయాణికులను భద్రంగా గమ్యం చేర్చేలా సరైన పద్ధతిలో ఆటోలు నడపాలని వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ సూచించారు. 'మై ఆటో సేఫ్' పేరుతో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద ట్రాఫిక్ పోలీసులు చేపట్టారు, ట్రాఫిక్ నిబంధనలను గురించి వివరించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్స్ వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆటో డ్రైవర్లు మరింత బాధ్యతగా మెలగాలని హరిప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు ప్రభాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మాలల సింహగర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఎర్రగడ్డ, నవంబర్ 29: డిసెంబర్ 1న నగరంలో జరుగనున్న 'మాలల సింహగర్జన' కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సింహగర్జనకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. మోతీనగర్ చౌరస్తాలోని బాబా సాహెబ్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పోరాట సమితి నేతలు మాట్లడుతూ ఈ సింహగర్జనకు మాలల తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి కో చైర్మన్లు బొట్టుశివ, జైభీమ్ యాదగిరి, దశరథ్, లక్ష్మణమూర్తి, తిరుపతి, సంపత్ పాల్గొన్నారు.

స్మితా సబర్వాల్‌కు అభినందనలు

ఇటీవల తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన స్మితా సబర్వాల్ ఐఏఎస్‌ను శుక్రవారం సచివాలయంలో తెలంగాణ పర్యాటక శాఖ కాంట్రాక్ట్, ఔట్ సోర్సిం గ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు బల్వీర్ ప్రసాద్,రాజు యాదవ్,వెంకన్న,రవి పాల్గొన్నారు.
– హిమాయత్‌నగర్,నవంబర్ 29

నేడు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు

హిమాయత్‌నగర్,నవంబర్29: ఎస్సీ వర్గీకరణ, క్రీమిలేయర్‌ను వ్యతిరేకిస్తూ నేడు (శనివారం) బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.ఎల్.రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, క్రీమిలేయర్‌ను అమలు చేయడం వల్ల విద్య, ఉద్యోగ అవకాశాలలో తీరని నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సదస్సుకు దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్,న్యాయవాది కె.వెంకట్‌రావు,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జె.ఎన్.రావు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

వెంగళరావునగర్, నవంబర్ 29 :అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంటుందని ఎస్.ఆర్. నగర్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఎస్.ఆర్.నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి శుక్రవారం ఎస్.ఆర్.నగర్ పరిసర ప్రాంతాల్లో ఏసీపీ పర్యటించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. 30 ప్రాంతాల్లో పటిష్టమైన హెచ్‌డీ నాణ్యత కలిగిన సీసీ కెమెరాలను వారం పది రోజుల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

అనుమతులు రద్దు చేయాలి

మణికొండ, నవంబర్ 29: పార్కు స్థలంలో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం హేయమైన చర్య అని మణికొండ మున్సిపల్ శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం కాలనీలో సెప్టిక్ ట్యాంక్, పార్క్ పరిరక్షణపై కాలనీ వాసులు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ సర్వే నెంబర్ 22/పీ, 23,24,25లోని ప్లాట్ నెంబర్ 336, 337 విస్తర్ణంలో 527 గజాల స్థలం ఉందన్నారు. ఈ స్థలంలో సెప్టిక్ ట్యాంక్, పార్క్‌ను ఆక్రమించి మున్సిపాలిటీ డోర్ నెంబర్లు 6-1-336, 6-1-337 కేటాయించడం జరిగిందన్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) ఈ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ ప్రక్రియలో ఇరిగేషన్ ఈఈ బన్సీలాల్‌సింగ్ చేసిన తప్పుడు నివేదిక ఆధారంగా పందన వాగు నాలాని 10 మీటర్ల వెడల్పు, రెండు మీటర్ల బఫర్ జోన్‌గా చూపించారన్నారు. కానీ మరో సర్వే నివేదికలో అదే నాలాని 27.1 మీటర్ల వెడల్పు, 9 మీటర్ల బఫర్ జోన్‌గా చూపించారన్నారు. జీవో 168(2012) ప్రకారం 9 మీటర్ల బఫర్ జోన్ తప్పనిసరి అన్నారు. హెచ్ఎండీఏ తప్పుడు నివేదిక ఆధారంగా ఇచ్చిన అనుమతిని తక్షణమే రద్దు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

'దీక్షా దివస్'తోనే ప్రత్యేక తెలంగాణ

- దీక్షా దివస్‌లో మాజీ మంత్రి సబితారెడ్డి, మహమూద్ అలీ, మాగంటి గోపీనాథ్
- తెలంగాణ భవన్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు
- తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో నినాదంతో దిగొచ్చిన అప్పటి కేంద్ర ప్రభుత్వం
- కేసీఆర్ ఉద్యమానికి సబ్బండ వర్గాల మద్దతు

బంజారాహిల్స్,నవంబర్ 29: తెలంగాణ రాష్ట్రసాధన కోసం తన ప్రాణాన్ని ఫణంగా పెట్టిన ఉద్యమసారథి కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభించిన సందర్భాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'దీక్షా దివస్' కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో గులాబీ జెండాలు రెపరెపలాడాయి. ఎక్కడ చూసినా జై తెలంగాణ నినాదాలతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌కు తరలివెళ్లారు.

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని సవేరా ఫంక్షన్‌హాల్ నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహిస్తూ తెలంగాణ భవన్ వద్దకు చేరుకున్నారు.
- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఓపెన్ టాప్ జీపులో తెలంగాణభవన్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేదీప్యరావు, రాజ్‌కుమార్ పటేల్‌తో పాటు అన్ని డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఖైరతాబాద్ నియోజకవర్గంలో..

దీక్షా దివస్ సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లనుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ నేత కే.విప్లవ్‌కుమార్, కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్‌తో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణభవన్ సమీపంలో పార్టీ నాయకులకు స్వాగతం పలికారు.

- బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నుంచి తెలంగాణ భవన్ దాకా రోడ్డు మొత్తం భారీ ఫ్లెక్సీలు, జెండాలతో నిండిపోయింది. బీఆర్ఎస్ కార్యకర్తల జై తెలంగాణ నినాదాలతో బంజారాహిల్స్ మార్మోగింది.

● తెలంగాణ కోసం ప్రాణాలు సైతం లెక్క చేయని నాయకుడు కేసీఆర్

మణికొండ: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ సీఎం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయలేదని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. పుప్పాలగూడ ఎల్‌ఐసీ కాలనీలో గుట్టమీది నరేందర్, విఠల్‌ల ఆధ్వర్యంలో, ఆంధ్రాబ్యాంక్ సర్కిల్ వద్ద సంగం శ్రీకాంత్ ఆధ్వర్యంలో, లాలమ్మ గార్డెన్ వద్ద బుద్దోల్ బాబు ఆధ్వర్యంలో, నెక్నాంపూర్ గవర్నమెంట్ పాఠశాల వద్ద కందాడ ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పతాకావిష్కరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, కౌన్సిలర్ నవీన్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, ముత్తాంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, యాలాల కిరణ్, రామసుబ్బారెడ్డి, మల్లేష్, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, నాయుడు, షేక్ ఆరిఫ్, గణేష్, శ్రీకర్, బాబు, దిలీప్, బొడ్డు శ్రీధర్, మహేష్, శ్రీనివాస్, బాలాజీ పాల్గొన్నారు.

దీక్షా దివస్ సందర్భంగా అభిమానులతో.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

● దీక్షా దివస్ కేంద్రానికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

బండ్లగూడ: శంషాబాద్‌లో నిర్వహించిన దీక్షా దివస్ కేంద్రానికి రాజేంద్రనగర్ డివిజన్,బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

- బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వయిస్ కూడలి వద్ద కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి నాయకులు కార్యకర్తలతో కలిసి దీక్షా దివస్ కేంద్రానికి తరలి వెళ్లారు.
- రాజేంద్రనగర్ డివిజన్ నుంచి బీఆర్ఎస్ అధ్యక్షుడు ధర్మారెడ్డి డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,శ్రీను ముదిరాజ్,శాంతికుమారి,జావిద్,రాముయాదవ్,వెంకటేష్,కృష్ణ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

● హిమాయత్‌నగర్‌లో దీక్షా దివస్ ...

హిమాయత్‌నగర్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి 15 ఏండ్లు పూర్తైన సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నేతలు హిమాయత్‌నగర్ వై జంక్షన్‌లో దీక్షా దివస్ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు జె.బాబుయాదవ్, కొల్లుల శ్రీకాంత్, కృష్ణయాదవ్,రఘు,సంపత్, సయ్యద్,సయ్యద్ బిన్ ఖార్వన్, యాదగిరి,రామకృష్ణ,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆమరణ దీక్షతోనే తెలంగాణ అవిర్భావం

మైలార్‌దేవ్‌పలి: బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తలపెట్టిన దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అయిందని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పారెడ్డి ముఖేష్ అన్నారు. దీక్ష దివాస్‌ను పురస్కరించుకొని శుక్రవారం అత్తాపూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేపట్టారు. అనంతరం తెలంగాణ భవన్‌కు బైక్‌లపై ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, సతీష్, శ్రీపాల్, అంజి తదితరులున్నారు.

కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ప్రకటన

శంషాబాద్ రూరల్: కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతోనే కేంద్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటన చేసిందని మాజీ మంత్రులు సబితారెడ్డి,మహమూద్ అలీలు పేర్కొన్నారు. శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్యక్షతన జిలా దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న మాజీ మంత్రులు సబితారెడ్డి, మహమూద్ అలీలు మాట్లాడుతూ కేసీఆర్‌తో సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసిందని గుర్తు చేశారు.

● తెలంగాణ ఉద్యమ చరిత్ర మరువలేనిది మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

హైదరాబాద్ రాష్ట్రాన్ని బలవంతంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపితే ఆంధ్రా పాలకులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ వాదులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1969లో ఉద్యమం ప్రారంభించి అప్పట్లో ఎంతో మంది తెలంగాణ కోసం ఉద్యమాలు చేసినా ఫలితం రాలేదన్నారు. 2001లో కేసీఆర్ న్యాయకత్వంలో పిడికెడు మందితో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రం సాధించే వరకు ఉద్యమాన్ని ఆపలేదని వివరించారు.

● తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చరిత్ర ఎప్పటికి మరువలేనిది కార్తీక్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఇన్‌చార్జి

దేశంలో వివిధ రాష్ట్రాలు ఏర్పడిన తీరునకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన చరిత్ర ఎప్పటికి మరువలేనిదని గుర్తు చేశారు.

తెలంగాణ ఏర్పాటుకు కీలక మలుపే దీక్షా దివస్

జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

తెలంగాణ ఏర్పాటుకు కీలకమలుపు కేసీఆర్ చేపట్టిన 2009 నవంబర్ 29 నాడని వివరించారు. డిసెంబర్ 1న దవాఖానలలో రోగులకు పండ్లు పంపిణీ,2న కళాకారుల ఆటపాట,3 అమరుల కుటుంబాలకు సన్మానం. 4న విద్యార్థులతో ప్రత్యేక సమావేశాలు. 5న రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, రాజేంద్రనగర్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ వెంకటరమణరెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి,కొంపల్లి అనంతరెడ్డి, ఈట గణేష్, సత్యనారాయణ,శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మ,శ్రీనివాస్,శంషాబాద్ కౌన్సిలర్ భార తమ్మ,దిద్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరణ చేస్తున్న మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ

రాజేంద్రనగర్‌లో దీక్షా దివస్ సందర్భంగా జెండా ఎగురవేసిన పార్టీ నాయకులు

హిమాయత్‌నగర్ వై జంక్షన్‌లో దీక్షా దివస్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

అత్తాపూర్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగరవేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పారెడ్డి ముఖేష్

దీక్షా దివస్‌కు ర్యాలీగా వెళ్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, చిత్రంలో ఎమ్మెల్యే మాగంటి

బండ్లగూడ నుంచి దీక్షా దివస్‌కు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణలో ఏడాదిగా చీకటి రోజులు

దీక్షా దివస్ స్ఫూర్తితో మళ్లీ మంచి రోజులు రావాలి

బీఆర్ఎస్ శాసనమండలి పక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనాచారి

ఖైరతాబాద్, నవంబర్ 29 : తెలంగాణ రాష్ట్రంలో ఏడాది కాలంగా చీకటి రోజులు కొనసాగుతున్నాయని, ఈ దీక్షా దివస్ స్ఫూర్తితో మళ్లీ మంచి రోజులు రావాలని బీఆర్ఎస్ శాసన మండలి పక్ష నేత, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అభిలాషించారు. దీక్షా దివస్ సందర్భంగా నిమ్స్ దవాఖానలోని ఓపీ, ఆంకాలజీ, మిలీనియమ్, ఎమర్జెన్సీ వార్డుల్లో రోగులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణువర్ధన్ రెడ్డి, మహిళా శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, బీఆర్ఎస్ నాయకులు విప్లవ్ కుమార్‌తో కలిసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మధుసూదనాచారి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ జాతి చరిత్రలో నవంబర్ 29 ఓ ప్రత్యేక దినమని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న అవమానాలు, అన్యాయాలు, అణచివేతల నుంచి ఈ జాతిని కాపాడడం కోసం 2000 సంవత్సరంలో ప్రారంభమైన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ ప్రస్తానం కేసీఆర్ నాయకత్వంలో 2001లో పార్టీగా రూపుదిద్దుకుందన్నారు. 2009 వరకు ఉద్యమ నేత కేసీఆర్ ప్రజాస్వామ్య యుతంగా అన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్, టీడీపీలు మోసం చేసిందన్నారు. ఆ తరుణంలో తెలంగాణ జాతికి జరుగుతున్న కుట్రలు, అన్యాయం నుంచి శాశ్వతపరిష్కారం ప్రత్యేక రాష్ట్ర సాధనే అని భావించి దానికి బ్రహ్మాస్త్రంగా నవంబర్ 29న కేసీఆర్ ఆమరణనిరాహార దీక్ష చేపట్టారన్నారు. తద్వారా తెలంగాణ ఏర్పాటుకు బలమైన పునాది పడిందన్నారు. ఒకానొక సందర్భంలో కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారని, ఈ రోజును స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి జాతి బిడ్డపై ఉందన్నారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ తెలంగాణ దశ మార్చడానికి, దిశ నిర్ణయించడానికి ఉద్యమ నేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మాట్లాడుతూ నవంబర్ 29న రాష్ట్ర చరిత్రలో మరుపురాని రోజని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని, ఈ 11 నెలల కాలంలో రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేదీప్య, రాజు పటేల్, వెల్దండ వెంకటేశ్, బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి, మాజీ హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె. ప్రసన్న రామ్మూర్తి, బీఆర్ఎస్ సోమాజిగూడ డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న మధుసూదనాచారి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు

వైన్స్ షాపులో చోరీ

శంషాబాద్ రూరల్, నవంబర్ 29 : వైన్స్ షాపు వెనుకగోడకు రంద్రం కొట్టి మద్యం సీసాలు దోచుకుపోయిన ఘటన శుక్రవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాలమాకుల గ్రామంలో ఉన్న ఎస్‌వీపీ లక్ష్మీనర్సింహ వైన్స్ షాపు గురువారం రాత్రి పది గంటలకు మూసివేసి ఉదయం సిబ్బంది వచ్చి శుభ్రం చేస్తుండగా వెనుకభాగంలో సీసాలు కనిపించాయి. దీంతో యజమానికి సమాచారం ఇవ్వడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్‌టీంతో అక్కడికి చేరుకొని పలు ఆధారాలను సేకరించారు. వైన్స్‌లో ఉన్న సీసీ కెమెరాల రికార్డు అయిన ప్రకారం ఒక వ్యక్తి ముఖానికి మాస్కు ధరించి వెనుక భాగంలోని గోడకు రంద్రం చేసి సుమారు. రూ 6,800 విలువగల మద్యం బాటిళ్లను దోచుకుపోయిన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బాలికపై లైంగిక దాడి.. నిందితుడికి ఐదేళ్ల జైలుశిక్ష

బంజారాహిల్స్: బాలిక ఇంట్లోకి ప్రవేశించడంతో పాటు ఆమెపట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా విచక్షణారహితంగా దాడి చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలుశిక్ష పడింది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. 2019 మే 26న కార్మికనగర్‌లో నివాసం ఉంటున్న బాలిక (17) స్నేహితురాలితో ఇంట్లో ఉన్న సమయంలో పక్కింట్లో నివాసం ఉంటున్న కొడాలి లక్ష్మణ్ అలియాస్ లచ్చి అనే వ్యక్తి పీకలదాకా మద్యం సేవించి లోనికి వచ్చాడు. బాలిక బెడ్‌రూమ్‌లోకి వచ్చి అసభ్యకరంగా పట్టుకోవడంతో పాటు ఆమెపై దాడికి పాల్పడ్డాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన స్నేహితురాలిని, బాలిక సోదరిని బెదిరించాడు. జరిగిన విషయాన్ని నిందితుడు లక్ష్మణ్ భార్యకు బాలిక తల్లి చెప్పగా పట్టించుకోకపోవడంతో బాలిక సమీపంలోని రహ్మత్ నగర్ అవుట్‌పోస్ట్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఆమెతో పాటు పోలీసులు రావడాన్ని గమనించిన లక్ష్మణ్ బాలిక తల్లిపై దాడి చేయడంతో పాటు ఆమె తలను గోడకేసి బాధడంతో తీవ్రంగా గాయపడింది. ఈ మేరకు బాలిక ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా కేసును విచారించిన నాంపల్లిలోని 12వ అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి టి.అనిత శుక్రవారం తన తీర్పును వెల్లడించారు. నిందితుడు లక్ష్మణ్‌కు ఐదేళ్ల కఠిన కారాగారశిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

పాలమాకుల కస్తూర్బాగాంధీ హాస్టల్‌లో మూత్రశాలలను ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో సందడి చేసిన సినీ నటుడు సోనుసూద్

ప్రముఖ సినీనటుడు సోనుసూద్

శంషాబాద్ రూరల్, నవంబర్ 29: ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సామాజిక వేత సిద్ధారెడ్డి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని ప్రముఖ సినీనటుడు సోనుసూద్ పేర్కొన్నారు. శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని కస్తూర్బాగాంధీ(గిరిజన) వసతి గృహం శిథిలావస్థకు చేరుకున్న విషయం తెలుసుకున్న సామాజిక వేత సిద్ధారెడ్డి తన సొంత ఖర్చులతో హాస్టల్ భవనానికి రంగులు వేయడంతో పాటు మరమ్మతులు చేస్తానని విద్యాశాఖ అధికారులను కోరడంతో వారు స్పందించి అనుమతించారు. దీంతో సామాజిక వేత సిద్ధారెడ్డి గత 10 రోజుల నుంచి భవనానికి రంగులు వేయడంతో పాటు 42 మూత్రశాలలు నిర్మాణం చేపట్టారు. వాటిని ప్రముఖ సినీనటుడు సోనుసూద్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సోనుసూద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న సిద్ధారెడ్డి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఇటీవల శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్దాంతిబస్తీలో దాదాపు రూ. 50 లక్షలతో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం చేపట్టారు.కార్యక్రమంలో శంషాబాద్ రూరల్ సీఐ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడలో మేయర్‌కు

వ్యతిరేక పవనాలు

బండ్లగూడ,నవంబర్ 29: పట్టుబట్టి నెగ్గించుకున్న మేయర్ కొద్ది రోజులకే తమ కోరమును కోల్పోయారు.దీంతో కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి పనలపై మేయర్‌కు కార్పొటర్ల నుంచి వ్యతిరేక పవనాలు వీచాయి.బండ్లగూడ జాగీర్ మున్స